**JAI BABA**

## కలలోన బడియుందువా! - ఓ జీవా!

*(అన్నలూరు రామకృష్ణ గారు)*

***(Starts with Harmonium bit......)***

కలలోన బడియుందువా! - ఓ జీవా !
కల్ల నిజమని ఎంతువా ?
ఓ జీవా కల్ల నిజమని ఎంతువా ?
కల్ల నిజమని ఎంచి కడగండ్లు బడెదవు
కలడు కలడను వాని కనుమా కష్టము తీరు **!!కల !!**

కష్టసుఖముల వలయమందున
కన్ను గానక తిరుగుచుంటివి
సృష్టి లో వేలాది జన్మలు
ముడివడి పరుగిడుచు నుంటివి
యిలలోన నీ జన్మమూ - ఓ! జీవా !
కలలోన ఒక పాత్రయే
యిల లోన కలవెల్ల కలుగు మడయుచునుండు
కలడాత డొక్కడే కలవెల్ల తనరూపె **!!కల !!**

. సృష్టి మర్మము తెలియగోరవు
సూటిగా పయనింప నేరవు
యిష్టమున ప్రేమింపరాదా ?
సృష్టి మర్మమెరుంగ రాదా
కడలేని ఈ సృష్టికీ - ఓ! జీవా !
కలడొక్కడే నాథుడు
ఓ! జీవా ! కలడొక్కడే నాథుడు
కలవాడు తానె యీ – కలవెల్ల తన రూపె
కనబడడు మాయచే కనుమ మాయను దాటి **!!కల !!**

తన విలాసము సృష్టిఎల్లను
దానినీ ప్రేమింప నేర్వుము
ప్రేమమయుడౌ వాని చేరగ
ప్రేమ మార్గము పట్టి నడువుము

నిన్ను - నీవెరుగుటయే

ఓ జీవా ! జన్మకు సార్ధకము
నిన్ను నీ వెరిగి నీ నిజ రూపు కనుగొన్న
కలవాడ వీవెను కడమెల్ల శూన్యంబె **!!కల !!**

ఆత్మ విజ్ఞానంబు నొసగగ
అవతరించెను దైవ మిలలో
మెహెరుబాబా ప్రేమబడయుము
తిరిగిరాని పథంబు నొందుము
అవతారుడై దైవము ఓ జీవా ! యిలలోన గలవేళను
జననమొందితి వీవు – జాగు సేయగనేల
శరణు బొందుము మెహెరు చరణాబ్జముల పొంత **!!కల !!**

కలలోన బడియుందువా! - ఓ జీవా !
కల్ల నిజమని ఎంతువా ?
ఓ జీవా కల్ల నిజమని ఎంతువా ?
కల్ల నిజమని ఎంచి కడగండ్లు బడెదవు
కలడు కలడను వాని కనుమా కష్టము తీరు

ఓ జీవా కల్ల నిజమని ఎంతువా ?